కథానిక

సీపా వీరగాథ :

# పిచ్చికల్లాలు

మిట్టమధ్యాహ్నం పన్నెండు గంటలైనా ఎముకలు కొరికే సే చలి. ఇక రాత్రి సంగతి చెప్పనే అక్కర్లేదు, తెల్లారే సరికి మనం కూడా బిగుసుకుపోయి మంచు ముక్కైపోతామనిపిస్తుంది. ఎటుచూచినా ఆకాశాన్నంటేలా ఉన్న మంచుకొండలు నిండివున్న ఆ లోయలో సరిహద్దు రక్షణ పటాలంకూడా దీపావళి పండగ జరుపుకుంటోంది.

హవల్దారు అచ్చయ్యా ఆ పటాలానికి నాయకుడు రెండవ ప్రపంచ సంగ్రామంలో భారత సేనలో సిపాయిగా పనిచేసి చాలా యుద్ధరంగాల్లో బాగా అనుభవం గడించినవాడు యుద్ధం అయిపోయినాక అతడుకూడా అందరితో బాటే సేననుంచి డిస్చార్జి అయి ఇంటికి వెళ్ళాడు. పెళ్ళి చేసుకున్నాడు. పిల్లల్ని కన్నాడు తనెంత ఉత్తముడో ఇల్లాలుకూడా అంత ఉత్తమురాలూను. కానీ ఉత్తముల్నంతా పిచ్చివారుగా ఎంచి, మోసం, మాయ, నమ్మకద్రోహం చేయగలవార్నే ఈ లోకంలో బ్రతకనిచ్చే ఈ రోజుల్లో ఆ కుటుంబం పోషించుకోశక్తిలేక తిరిగి మిలటరీలో చేరిపోయాడు సిపాయిగానే, హవల్దారుగా డిచ్ఛార్జి అయినప్పటికీ, అచ్చయ్యా సేనలో. మంచికి మంచే చెడుకు చెడే. చేరిన అనతి కాలంలోనే తనకుతగ్గ స్థాయికి, హవల్దారుగా ప్రమోషను పొందాడు. ఇదివరకు సేననుంచి డిచ్చార్జి అయివచ్చినాక ప్రభుత్వంవారిచ్చిన ఐదెకరాల బంజరూ చెమటోడ్చి కాస్తోకూస్తో పండే స్థితికి తీసుకురాంగానే ఆ రూల్సనీ ఈరూల్సనీ లేనిపోనివేవో చెప్పి అధికాస్తా కాజేసారు గ్రామంలోని మోతుబర్లు. ఎక్కడా ఉద్యోగం సద్యోగం దొరకలేదు. అవును మరి తనకెవరిస్తారు? ఏపని కావాలన్నా రికమెండేషన్లుండాలాయె! అవిసాధించే మాయోపాయాలు తనదగ్గర లేవాయె. తినడానికి తిండికూడాలేని కటిక దరిద్రావస్థలో పెళ్లాం పిల్లలు కాళ్ళకు చుట్టుకొని, వద్దంటున్నా వినకుండా గుండె రాయిచేసుకుని తను

“రోహిణి”

మళ్ళీ మిలటరీలో చేరాడు. వచ్చే కాస్త జీతంలోనే తన అవసరాలు బహుక్లుప్తంగా తీర్చుకుంటూ మిగతాదంతా ఇంటికే పంపిస్తున్నాడు.

అయినా అయిదుగురు పిల్లలూ పెళ్ళాం బ్రతకటానికి అది అంతంత మాత్రంగానే సరిపోతోంది గుడ్డిలో మెల్లగా ఏదో ఉపవాసాలు మాత్రం చెయ్యకుండా నెట్టుకువస్తోంది పిచ్చమ్మ. మొదటి సంతానం మొగపిల్లాడే. వాడుకూడా మరో రెండు మూడేళ్ళు కళ్ళుమూసుకుంటే చేతి కక్కరకు రావచ్చు ననుకుంటూండగానే మిత్తిలా గొచ్చి పడ్డాడీ చైనావాడు తనీ దీపావళి పండక్కి హాయిగా ఇంటిదగ్గిరుండి పెళ్లాం పిల్లల్తో కులాసాగా గడపవచ్చని కలలు కన్నాడు కానీ హటాత్తుగా వచ్చిపడ్డ ఈ అవాంతరంవల్ల తన పటాలం పటాలం సరిహద్దుల్లోకి తరలి వెళ్ళాల్సి రావటంవల్ల ఇచ్చిన సెలవే రద్దుచేసుకుని తనూ రావాల్సి వచ్చింది.

ప్రచురణకు స్వీకరించిన
పోటీ కథ

“పెద్దోడికి పూల బాణాలంటే బహు సర్దా ఏం కాలుస్తున్నాడో ఏమో” అని ఇంటిమీదికి గాలి మళ్లగా అదోమాదిరిగా ఆలోచిస్తూ కూర్చున్న అచ్చయ్యా దగ్గిరకి నాయక్ గురుబచన్‌సింగు మిఠాయిబుట్ట తీసుకువచ్చాడు.

“పేగాఁ! ఈ ఏమిటలా దిగాలుపడి కూర్చున్నావు! లే లే మిఠాయితీసి నోటి కందియ్యబోగా హవల్దారు అచ్చయ్యా నవ్వుతూ “ఏం నీకేమైనా కొడుకు పుట్టినట్టు కబురొచ్చిందా?” అన్నాడు పటాలం పటాలంఅంతా ఘొల్లుమని నవ్వారీమాటకి లాన్స్ నాయక తపా నవ్వాపుకుంటూ “రెండేళ్ళాయె మన నాయక ఇంటికెళ్ళి! పిల్లాడెలా పుట్టాడనుకున్నావ్?” అన్నాడు. గురుబచన్‌సింగు మొదట్లో ముఖం ముడుచుకున్నా తనూ అందర్లో కలిసి పకపకానవ్వుతూ” దానికేముందిలే భాయ్ పుట్టే పిల్లలు మనం లేకపోతే మాత్రం పుట్టటం మానారా? ఇంతకీ ఈ మిఠాయి మాయింటి దగ్గర్నించి వచ్చిందికాదు, మనందరి ఇంటి దగ్గర్నించీ వచ్చింది.”

“అంటే” అచ్చయ్యా పొద్దుటినుంచీ గస్తీ డ్యూటీలోవుండి అప్పుడే క్యాంపులోకి వచ్చాడు. అందుచేత అతనికా మిఠాయి ఎక్కడ్నించి వచ్చిందో తెలేదు.

“మనం ఇక్కడ దీపావళిపండగ సరీగా చేసుకుంటామో లేదోనని మనదేశ ప్రజలు మిఠాయిలు పంపారు”

"ఊఁ - అయితే మనం ఇక్కడ ఉన్నామని మన దేశ ప్రజలకి జ్ఞాపకం వుందన్నమాట" అదోలా అన్నాడీమాటల్ని అచ్చయ్య.

"అదేమిటి భాయ్ అలా అంటావ్ తమ ధనమానప్రాణాల్ని కాపాడే జవాన్లని ఆ మాత్రం జ్ఞాపకం ఉంచుకోలేని వారంటావా మన సివిలియన్ భయ్యాలు"

ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా చటుక్కునలేచి "అవును అవును జ్ఞాపకం ఉంచుకుంటారు. ఏదీ ఆ మిఠాయి అందరికీ పంచావా" అని, తనో గుప్పెడుతీసి నోట్లోవేసుకుంటూ" మరి దీపావళి పండగ పూర్తికావడానికి టపాకాయలు కాల్చుకోవద్దూ" అని అచ్చయ్య అనటం పూర్తయిందో లేదో టప టప టప టప మంటూ సన్నగా సీమటపాకాయల మోతలా బయల్దేరిన ఆ ధ్వని ఢాంఢాంలతో క్షణంలో కొండలు దద్దరిల్లిపోయింది

"అదిగో! టపాకాయలు చైనావాడు కాలుస్తున్నాడు" అన్నాడు ముఖం చిట్లిస్తూ తాపా.

"ఏదిసాడు ఆడేం కాలుస్తాడు మిఠాయి మెక్కినా టపాకాయలు కాల్చినా మనం కాలవాలి" అని మిఠాయి బుట్ట క్రిందపెట్టి దోసెడు మిఠాయి నోటోపోసుకుని మీసాలూ గడ్డాలూ సవరించుకుంటూ తుపాకీకేసి నడిచాడు గురుబచన్‌సింగ్

"మనంకూడా మజా మజాగా కాల్చుకోడానికో కొన్నిటపాకాయలు కూడా పంపాల్సింది మనవాళ్ళు అన్నాడు సిపాయి నన్నడ్‌రామ్

హవల్దారు అచ్చయ్య అతడికేసి చూస్తూ "ఫికర్ మత్ కరో భాయ్! మనదగ్గిర మందుగుండు మస్తుగా లేదనేగా నువ్వనేది చూసుకో ఆ చైనావాడికళ్ళల్లో దుమ్ముకొట్టి ఆడిదగ్గరున్న టపటపాలు కాసినీ ఊళ్ళాక్కొస్తాం. పదండి" అని లైట్ మెషీన్ గన్ భుజానేసుకు బైటికి నడిచాడు.

క్షణం క్రిందట నవ్వుతూ పేల్తున్న ఆ గుడారంలోని సిపాయి లందరూ తమతమ నియమితోద్యోగాల్లో నిలబడి ఆజ్ఞ కోసం ఎదురుచూస్తున్నారు. కాస్సేపటికి అటు నుంచి పేలుడు ఆగిపోయింది చీమ చిటుకుమంటే వినిపించే నిశ్శబ్దం ఆవరించింది. కొండకోనల్లోంచి చీమల బారులు కదలివస్తున్నట్లు దొంగముహూ లేసుకుని చైనా సైనికులబారులు హవల్దారు అచ్చయ్య పటాలం కాస్తున్న స్థావరం వసూండటం పటాలంలోని వారంతా కనిపెట్టారు ఒక్కడైనా ఒక్క శబ్దాన్ని, ఆశ్చర్యార్థకంగాగాని, భయంగాగాని, కోపంగాగాని, పైకిరానీయలేదు. వాళ్ళకిచ్చిన శిక్షణ అలాంటిది. కియ్‌క్ కయక్ మన కుండా అమాంతం మృత్యువును కావలించుకొని నలిపి వెయ్యడానికి వెనుదీయని బింకంతో పెదవులు బిగించి తమ తమ ఆయుధాల మీటలమీద వేళ్ళుంచి ఆజ్ఞ అందగానే వెంట్రుకవాసి తేడాలేకుండా చీమలబారుల్లా వస్తున్న చైనాపటాలాల్ని ఎగరగొట్టడానికి ఎదురు చూస్తున్నారు.

"ఫైర్" అన్నాడు హవల్దారు అచ్చయ్య ఆ కేకకి ఎదురుగుండావున్న కొండ అదరి పడ్డంత పనైంది. వెనువెంటనే కొండలు దద్దరిల్లేలా పేలిన మారణాయుధాల భీషణ శబ్దాలకు పెనుగాలికి ఎగిరిపోయి చెల్లా చెదురయే చీమల బారులా చైనా సైన్యాల వరుసలలోని సైనికులు ఎగిరిపోయారు అయితేనేం మైరావణ మాయలా ఆ చీమల బారు తరగనే తరగటంలేదు వందల లెక్కలో చస్తుంటే వేల లెక్కలో పుట్టుకు వస్తున్నారు. హవల్దార్ అచ్చయ్య కళ్ళు నులుముకు చూసాడు. తను చూచే బారు నిజంగా చైనా సైనికులబారా లేక అది తన భ్రమా అని నాయక గురుబచన్‌సింగ్ ఏదో గట్టిగా నే గొణుక్కుంటున్నాడు. కానీ మీసాలూ గడ్డాలూ మాటని బైటికి రానీయటం లేదు సరిగా. మళ్ళీ ఒక్క మాటు ఆయుధాలకి కావలసినంత మందుగుండు దట్టించుకుని ఇకరండి అని సవ్యసాచిలా గుళ్ళవర్షం కురిపించాడు. అయినాకూడా చీమలబారు అణగ లేదు మొదటివారు చచ్చినందున ఉన్నచోటకి కొస్త వెనక్కి తగ్గినట్లు కనిపించినా మరుక్షణంలో ఒకటి రెండు గజాలు ముందుకే వస్తున్నట్లు కనిపిస్తోంది హవల్దారు అచ్చయ్య ఎమ్యూనిషన్ ఎంతుందన్నట్లు దానికావలావానికేసి చూసాడు. అతిధులు గుమ్మంలో ఉండగా ఆహార పదార్థాలు వింటుకుంటే ఇల్లాలు భర్తవంక చూచినట్లు చూచాడతడు. హవల్దారు అచ్చయ్య క్షణం ఏంతోచనివాడిలా అవుపించి మరుక్షణం "రేః చీమలకి మందుగుండుకూడా కావాలిటా! కాళ్ళతోనూ చేతుల్తోనూ నలిప్పారేస్తానంటూ తన స్థానంవదలి వొక్కవురుకు వురికాడు అతడు స్థాన చలనం చేసిందే తడవుగా శత్రుపక్షం నుంచి ఏకబిగిన తుపాకీ గుళ్ళు వర్షించాయి. "హారి దొంగ గాడిదల్లారా

(తరువాయి 19 వ పేజీలో)

Gram : EVER GREEN Phone : 1111

రిపబ్లిక్ పర్వదిన శుభ సమయమున

మా ఖాతాదారులకు, మా మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు

అనేక శుభాకాంక్షలు

★ రాజు మోటారు స్టోర్సు ★

అన్నిరకముల జీపులు, ల్యాండు రోవరు కార్ల

భాగములకు స్పెషలిస్టులు

P. B. NO. 302

పత్రికాశంరోడ్, విజయవాడ - 2

# పిచ్చికళ్లాలు

(14 వ పేజీ తరువాయి)

ఇయ్యించుకునేనా ఇందాకణ్ణించీ ఏమీ చాత కాని వాజమ్మల్లా అలా నచ్చారు నరే కాసుకోండి" అని నేలబారుగా పడుకుని ప్రాకుతూ, దొర్లుతూ, దుముకుతూ కొండకోనల్లో మాయమయాడు హవలారు అచ్చయ్య. అదే అతడ్ని అతని పటాలంలోనివారుగానీ, ఆ పటాలంలోనే ఒకర్నొకరుగానీ చూచుకున్న తుదిక్షణం. అసంఖ్యాకంగా ఉన్న శత్రుదళం మీదికి సింహపిల్లల్లా దుమికారు వీరావేశంతో, ఆ పటాలంలోని ప్రతిఒక్క భారత సైనికుడూను.

* * *

హవల్దారు అచ్చయ్య కాపులోనున్న స్థావరం శత్రువశమైంది. తనతో బాటు తన పటాలంలోని వారందరూ కూడా మాతృదేశ సంరక్షణార్థం ప్రాణమున్న చివరి క్షణంవరకూ పోరాడ్తూనే ఉన్నారు.

* * *

పిచ్చమ్మకు పసుపూ కుంకుమా కరవైనాయి. అసలే నల్లపూసలోకి తెల్లపూస లేదు; ఇప్పుడా వున్న మంగళసూత్రం కూడా పోయింది.

పోయిందనే ఎక్కడికిపోయిందనుకున్నారు?

హవల్దారు అచ్చయ్య మరణవార్తను ఆమె దగ్గర వారసులకి తెల్పి ఆ కుటుంబానికి సానుభూతి సహకారాలందజేయవలసినదిగా ప్రభుత్వ తాఖీదు. ఆ వార్త పిచ్చమ్మకు అందజేయడానికి స్వయంగా పంచాయితీ సమితి అధ్యక్షుడూ, జిల్లా కలెక్టరూ ఇంకా ఇంకా ఇతర పెద్దలూ వచ్చారా వూరికి, పిచ్చమ్మ, భర్త మరణవార్త విని కొయ్యబారిపోయింది. అప్రయత్నంగా చెయ్యి గుండెలమీదికి పోయింది. గుండెఆగిపోతుందా ఏం కర్మఅని కంగారు పడ్డట్టు కనిపించారు అక్కడికి వార్త మోసుకు వచ్చిన పెద్దలు.

తాళిబొట్టు పుటుక్కున తెంచి ఆ వచ్చిన వాళ్ళలో పెద్ద అనుకున్న ఆయనకు అందించింది. పిచ్చికళ్లాలుగా ప్రసిద్ధి పొందిన పిచ్చమ్మ తన భర్త మరణవార్త వింటూనే చేసిన ఈ పనికి ముక్కుమీద వేలేసుకోని మానవుడులేడు. అక్కడున్న ప్రతి మానవుడి హృదయమూ ద్రవించిందా సంఘటనకి. అది ప్రత్యక్షంగా ప్రతి ఒక్కరి కళ్ళల్లోనూ కనిపించింది ఆర్ద్రనయనాల రూపంలో. ఇంతకీ పిచ్చమ్మ తన తాలిబొట్టు ఎందుకాయన చేతిలో బెట్టింది? యుద్ధనిధికా? అవును

* * *

★

* అజాగ్రత్తగా
ఏ పని చేసినా

* ఆసరా అవుతుంది
శత్రువుకి

★

భారతదేశ ఈశాన్య సరిహద్దుల్లోని కొండకోనల్లో ఒక దాంటో మూలుగు దెబ్బ తిన్న సింహం రోజుతున్నట్టు వినిపిస్తోంది. హవల్దార్ అచ్చయ్య చచ్చాడనుకున్న ఊహ పొరబాటు.

అతడా విధంగా వీరత్వంతో విజృంభించిశత్రుసైన్యంల్లోకి జొరబడబోయినాడు కానీ విధి నిర్ణయం వేరుగా ఉంది అతడు ప్రాకుతూపోయే ద్రోవలో ప్రకృతి తన పచ్చని లతల్తో కప్పివుంచిన అగాధంలో పడిపోయాడు. కారణాంతరాలచేత ఇతడు కనిపించకుండా పోయినవారి లెక్కలోకాక వీరస్వర్గమలంకరించినవారి జాబితాలోనే చేర్చబడి ఆవార్త అతని దగ్గిర బంధువైన భార్యకు అందచేయబడింది.

హవల్దార్ అచ్చయ్య స్పృహ తెలిసి చుట్టు ప్రక్కల చూచి తానో అగాధంలో వున్నట్టు తెలుసుకున్నాడు ఎక్కడ్నించో కాస్త వెలుగొస్తూన్న ఆ ప్రదేశం నుంచి బయట పడడానికి చాలా ప్రయత్నాలు చేసాడు కానీ ఒక్కటీ అక్కరకురాలేదు. ఆఖరి ప్రయత్నంగా తీగెల్ని లతల్ని పట్టుకు పైకి ప్రాకబోయి సగందూరం వచ్చాక తాను పట్టుకున్న కొమ్మలాంటి తీగె కాస్తా పుటుక్కున తెగి క్రింద పడ్డాడు ఆ పడ్డప్పుడైన గాయపు బాధ. వంట్లో ప్రాణలేని నీరసంతో అసాహాయ స్థితిలో మూలుగుతున్నాడు. అదృష్టవశాత్తూ ఒక పర్వతీయుడు ఆ ద్రోవన పోతూ ఈ మూలుగువిని అచ్చయ్యను అగాధంలోంచి బైటికిలాగి దగ్గర్లోనేవున్న తన పల్లెకు తీసుకువెళ్ళి ఆ రాత్రికి అతిధ్యం ఇచ్చి మర్నాడు దగ్గర్లో ఉన్న మన భారతీయ క్యాంపుకు దారి చూపి వీడ్కోలిచ్చాడు.

హవల్దార్ అచ్చయ్య "వద్దు నేను యుద్ధరంగానికే పోతా"నని మంకుపట్టు పట్టినా వినకుండా భార్యా పిల్లల్ని చూసుకు రమ్మని సెలవిచ్చి ఇంటికి పంపారు, అగాధంలోపడ్డ పాటుకి విరిగిన చెయ్యి బాగైనాక.

* * *

అచ్చయ్య వూళ్ళోకొచ్చిన రోజున ఆవూరు వూరంతా కలిసి పండుగ జేసుకున్నారు. పురాణ కాలక్షేపంలా అచ్చయ్య చెబ్తున్న యుద్ధ విశేషాల్ని అతి శ్రద్ధగా విన్నారు.

పిచ్చికళ్లాలు పిచ్చమ్మ తెంపినా తెగని ఆమె మాంగల్యబలానికి చేతులెత్తి దండాలెట్టారు.

పిచ్చికళ్లాలు పిచ్చమ్మ ఆ వూరికి ఆదర్శమూర్తి అయింది.

—:o:—

